
విజయార్కె
అండర్ వరల్డ్
GOD FATHER




## అంకితం

ప్రపంచపటంలో మాఫియా
కనిపించని క్షణానికి...

-రచయిత

# అండర్‌వరల్డ్

## GOD FATHER

ఒక నిద్రలేని రాత్రి నా అంతరంగ పుస్తకాన్ని విప్పి చదువు.

రక్తంతో నేను రాసిన ప్రతీ అక్షరంలో ద్వేషాన్ని మాత్రమే చూడకు.

ఆ ద్వేషం వెనుక రగులుతున్న అగ్నిపర్వతాన్ని చూడు. ఆ అగ్నిపర్వతం విరజిమ్మే ఆవేదన అనే నిప్పురవ్వలను చూడు.

ఆ నిప్పురవ్వలను భరించే శక్తి నీకున్నా ఆ అగ్నిపర్వతాన్ని అక్కున చేర్చుకునే హృదయం, సాహసం నీకున్నా అప్పుడు... అప్పుడు నా గుండె తలుపు తట్టి చూడు.

ఓ కన్నీటిచుక్క ఇలా అన్నది.

***

వెలవెలపోయిన లాడ్జింగ్‌లా ఖైదీల్లేక బోసిగా వుందా పోలీస్‌స్టేషన్. హిరణ్యుడి కడుపున ప్రహ్లాదుడు పుట్టినట్టు ఆ స్టేషన్ ఎస్ఐ దగ్గర రామబ్రహ్మం, పరమశివం కానిస్టేబుల్స్‌గా పని చేస్తున్నారు.

ఆ స్టేషన్ ఎస్ఐ పేరుకు మాత్రమే కాదు ప్రవర్తనకు కూడా సరిపోయే పేరే పెట్టుకున్నాడు దుర్జన్‌రావని. ఆ పోలీస్‌స్టేషన్‌లో గత కొంతకాలంగా ఖైదీలు కనబడ్డంలేదు. అలా అని ఆ ఏరియా నేరస్తులు లేక సుభిక్షంగా

వుందని కాదు.

ఏ నెల ముడుపులు ఆ నెల ముడుతాయి దుర్జన్‌రావుకు. కేవలం జీతం మీదే అయితే కట్టుకున్న భార్యని మాత్రమే అదీ కొద్దిగా సంతృప్తి పర్చగలంకానీ సెకండ్, థర్డ్ సెటప్‌లు మెయింటెన్ చేయలేమన్న దూ(దు)రాలోచన వున్న ఎస్ఐ కనుకనే డ్యూటీలో చేరిన మొదటి సంవత్సరం పూర్తి కాకుండానే నగరం నడిబొడ్డున ఓ ప్లాటు కొనగలిగాడు.

రామబ్రహ్మం, పరమశివం ఇద్దరూ పరమశివభక్తులు. వృత్తికి అన్యాయం చేయడం మహాపాపం అని నమ్మేవాళ్లు. అందుకే ఇప్పటికీ అదే పేదరికంలో, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుండే మన దేశ ప్రగతిలా వున్నారు.

రాత్రి పది దాటింది.

ముసురు పడుతోంది. తుఫాన్ వల్ల గత వారం రోజులుగా కర్ఫ్యూలా వుంది నగరం. వారంరోజుల నుండి ముసురు పడుతూనే వుంది. దానికి తోడు వణికించే చలి.

స్టేషన్ ముందున్న పాతకాలం బెంచీ మీద కూచున్నారు రామబ్రహ్మం, పరమశివం.

“మనిషన్నాక ఏదో ఒకటి సాధించాలిగదా”! బీడీని వెలిగించుకుంటూ అన్నాడు పరమశివం.

ఎక్కువగా రాత్రిపూట ఇలాంటి నిత్యసత్యాలు మాట్లాడ్డం పరమశివంకు అలవాటు. భార్య గయ్యాళితనాన్ని భరించలేక ఎప్పుడూ స్టేషన్‌లోనే కాలం గడుపుతాడు.

“అవుననుకో... కానీ మనలాంటి పోలీసులు ఏం సాధిస్తారు!” నిస్పృహగా అన్నాడు రామబ్రహ్మం.

“అదే వద్దంటాను! మనిషికి అశావాదం ముఖ్యం. ముందుగా వేడి వేడి ఇరానీ ఛాయ్ తాగుదాం. అప్పుడు మనం ఏదో ఒకటి సాధించాలనే ఉత్సాహం వస్తుంది” పరమశివం లేస్తూ అన్నాడు.

“అదీ విషయం. నీకు ఛాయ్ తాగాలని వుందని చెప్పొచ్చుగా. అయినా

స్టేషన్‌లో మనిద్దరమే వున్నాం. పైగా కొత్తగా వచ్చిన ఎస్పి చండశాసనుడు. ఒకవేళ ఇటువైపు వచ్చాడా... మన పని సరి'' భయంగా అన్నాడు రామబ్రహ్మం.

''నీకన్నీ భయమే. అయినా ఈ రోజు జీవితంలో అనుకోని మలుపు తిరుగుతుందని జాతకఫలంలో వుంది'' రామబ్రహ్మాన్ని ఇరానీ హోటల్‌కు తీసుకెళ్లాలని అన్నాడు.

నగరానికి దూరంగావున్న పోలీస్‌స్టేషన్ అది. ఆ స్టేషన్‌లో వుంది ఇద్దరే. ఎస్ఐ తెల్లారాక ఎప్పుడైనా టిఫిన్ చేయాలంటే మాత్రమే స్టేషన్‌కు వస్తాడు.

''తప్పదంటావా!'' లేస్తూ అన్నాడు రామబ్రహ్మం. నవ్వుతూ లేచాడు పరమశివం.

ఆ క్షణం తమ జీవితంలో నిజంగా మలుపుతిప్పే సంఘటన జరుగుతుందని వాళ్లిద్దరికీ తెలియదు.

***

పాములా మెలికలు తిరిగిన ఆ తారురోడ్డు మీద కారు వేగంగా వెళ్తుంది. ముసురు కురుస్తుండడం వల్ల ముందు ఏమీ కనిపించడం లేదు. పైగా చీకటి.

డ్రైవింగ్ సీట్లో కూర్చున్న రాబర్ట్‌కు అంత చలిలోనూ మొహమంతా చెమటలు పట్టింది. రోడ్డుకిరువైపులా చీకట్లు. స్ట్రీటు లైట్లు లేవు. ఒక విధంగా సిటీ చివరి అంచు.

రాబర్ట్‌కు చాలా టెన్షన్‌గా వుంది. అలా అని రాబర్ట్ పిరికివాడు కాదు. అతనో ప్రొఫెషనల్ కిల్లర్. కారు కుదుపులకు డిక్కీలోవున్న గోనెసంచి అటూ ఇటూ వూగుతూ శబ్దం చేస్తోంది.

ఎంతోమందిని నిర్దాక్షిణ్యంగా చంపిన రాబర్ట్ క్షణక్షణం టెన్షన్‌గా ఫీలవుతున్నాడు. వెనుక డిక్కీలో గోనెసంచిలో వున్నది మామూలు శవం కాదు.

ఓ సిబిఐ ఆఫీసర్‌ది. ఈ విషయం ఇప్పటికే అన్ని పోలీస్‌స్టేషన్‌లకు

తెలిసివుంటుంది.

వెంటనే పోలీసులు వేటకుక్కల్లా తనని తరుముతారు. అందుకే సాధ్యమైనంత త్వరగా ఇక్కడినుండి బైటపడాలి.

మరో పది కిలోమీటర్లు దాటితే ఓ పోలీస్‌స్టేషన్. దానినుండి తప్పించుకోగలిగితే ఇక తననెవరూ ఏమీ చేయలేరు.

ఈ సిబిఐ ఆఫీసర్ శవాన్ని లోయలో తోసేయాలి కారుతో సహా.

తనకు సంబంధించిన ఆధారాలు ఏవీ మిగలడానికి వీల్లేదు. ఇప్పటికే తన మీ నాలుగైదు కేసులున్నాయి. పైగా ఈ హత్యొకటి.

విలియమ్ మీద కోపం ముంచుకొచ్చింది. అనవసరంగా సిబిఐ ఆఫీసర్‌ని చంపడమెందుకు! అంటే విన్లేదు.

అలా ఆలోచిస్తూనే పోలీస్‌స్టేషన్‌ని సమీపించాడు. అతని గుండె దడదడలాడింది. మరో రెండు నిముషాలు గడిస్తే తాను పోలీస్‌స్టేషన్ దాటవచ్చు.

పోలీస్‌స్టేషన్ ముందు హడావుడి లేదు. యాక్సిలేటర్ మీద కాలుపెట్టాడు. కారు వేగం పుంజుకుంది. ఒకటిన్నర నిముషంలోనే పోలీస్‌స్టేషన్ దాటింది కారు.

హమ్మయ్యా అంటూ ఊపిరి పీల్చుకున్నాడు రాబర్ట్. అతని పెదవుల మధ్య సిగరెట్ కాలుతోంది కారుని కాస్త ముందుకు పోనిచ్చాడు.

పక్కనే ఇరానీ హోటల్. అప్పుడు గుర్తుకొచ్చింది ఆకలి.

ఈ టెన్షన్‌లో ఉదయం మంచి తనేమీ తినలేదు. ఒక బన్ తిని ఛాయ్‌తాగితే...

ఎలాగూ పోలీస్‌స్టేషన్ దాటాక ఇంక భయం ఏముంది! సడెన్ బ్రేక్‌తో కారాపాడు ఇరాన్ హోటల్ ముందు.

***

"బ్రహ్మం..." ఇరానీ ఛాయ్ చప్పరిస్తూ మాట్లాడుతున్నాడు పరమశివం.

"ఏంటీ!"

"ఎస్పీసాబ్ మహా స్ట్రిక్ట్. మన ఎస్ఐ విషయాన్ని కూపీలాగి పీకి

పారేస్తారు కాబోలు"

"పీడాపోతుంది" కసిగా అనుకున్నాడు బ్రహ్మం. రెండురోజుల ముందు సెకండ్ సెటప్‌కు మల్లెపూలు ఇచ్చి రమ్మన్నాడు ఎస్ఐ. అప్పటినుండి రామబ్రహ్మంకు ఎస్ఐ అంటే మంట పెరిగింది. ప్రభుత్వం జీతం తీసుకుని ప్రజలను రక్షించే తమ డ్యూటీని ఎస్ఐ ముం...ల కోసం వాడుకోవాలనుకున్నందుకు.

"మనం ఏదో చేసి ప్రమోషన్ సంపాదించాలి"

"ఎలా!"

"ఏముంది మన అదృష్టం బాగుండి ఓ కారుని పట్టుకున్నాం అనుకో... అందులో దొంగ బంగారం వుందనుకో. వెంటనే పట్టుకుని ప్రభుత్వానికి అప్పజెప్పితే ప్రమోషన్‌తో పాటు రివార్డు కూడా వస్తుంది.

"పుస్తకాలు చదవడం మానేయ్" సలహా ఇచ్చాడు రామబ్రహ్మం.

డిటెక్టివ్ పుస్తకాలు విపరీతంగా చదివే అలవాటు పరమశివానికి వుంది.

"సర్లే పద పద" అంటూ బయటకొచ్చారు ఇద్దరూ. హోటల్ బయట కారు కనిపించింది.

"కారు ఎవరిదబ్బా" అనుకుంటూ పరమశివం కారు ముందుకు వెళ్లాడు.

రామబ్రహ్మం కారు వెనుకవైపు వెళ్లాడు.

"అరె నా లక్కీ నెంబరు నాలుగు ఆర్లు" అన్నాడు పరమశివం కారు ముందు వున్న నెంబర్ ప్లేట్ వైపు చూస్తూ.

"ఛా... ఊర్కో నా లక్కీ నెంబరు రెండు అయిదులు. నీ లక్కీ నెంబరు రెండు ఆర్లు" అన్నాడు వెనుకవైపు నుంచి రామబ్రహ్మం.

పరమశివం ఉలిక్కిపడ్డాడు. అతని శరీరం ఎందుకో ఒక్కసారిగా జలదరించింది అశుభసూచకంగా.

అప్పుడే రాబర్ట్ లేచి తన కారువైపు వస్తున్నాడు.

రెండు రోజుల క్రితం చదివిన 'కారులో శవం' నవల గుర్తుకు వచ్చింది పరమశివానికి. అందులో విలన్ ఓ పనిమనిషి. తను పనిచేసే

కోటీశ్వరుడైన యజమానిని చంపి శవాన్ని కారువెనుక సీట్లో పడుకోబెట్టి సముద్రంలో పారవేయడానికి ఓ వర్షం కురిసే రాత్రి బయలుదేరుతాడు.

అప్పుడు డిటెక్టివ్ సదాశివం ఆ కేసును పరిశోధిస్తాడు. కారులో శవాన్ని పట్టుకుంటాడు.

ఆ నవల గుర్తుకురాగానే పరమశివం మనసు కీడును శంకించింది. కారు స్టార్ట్ చేయబోతున్న రాబర్ట్ దగ్గరికి వెళ్లి 'ఈ కారులో ఏముంది?'' అడిగాడు స్ట్రయిట్‌గా.

రాబర్ట్ తన ఉలికిపాటును కప్పిపుచ్చుకుంటూ నొసలు చిట్లించి కోపంగా ''ఎందుకు?'' అని అడిగాడు.

అప్పటికే రామబ్రహ్మం వచ్చాడక్కడికి.

''శివం స్టేషన్‌కు వెళ్తాం పద'' అన్నాడు.

''ఓసారి మీ కారును సోదా చేయవచ్చా?'' కాస్త ధైర్యం తెచ్చుకుని అన్నాడు పరమశివం. ఎందుకో అతనికి ఈ కారులో ఏదో మిస్టరీ వున్నట్టు అనిపించింది. పైగా తను చదివిన 'కారులో శవం' నవల -పభావం ఇంకా అతని మెదడులో నుండి తొలగిపోలేదు.

''చూడండి. నేను అర్జంట్‌గా వెళ్లాలి'' అంటూ కారు స్టార్ట్ చేశాడు.

పరమశివం అనుమానం మరింత ఎక్కువయింది.

''వీల్లేదు. కారును మేము సోదా చేయాలి'' అన్నాడు.

అప్పటికే ఇరానీ హోటల్‌లో వున్న జనం బయటకు వచ్చారు.

రాబర్ట్‌కు ఏం చేయాలో తోచలేదు. అల్లరి చేస్తే జనం చుట్టూ మూగుతారు. దానికన్నా ఈ పోలీసులిద్దర్నీ బోల్తా కొట్టించడం తేలిక అనుకున్నాడు.

''సరే మీ ఇష్టం'' అన్నాడు భుజాలెగరేస్తూ. పరమశివం వెనుక సీట్లో తొంగి చూసాడు. ఎవరూలేరు.

''ఇదంతా మనకెందుకు శివం'' లోగొంతుతో అన్నాడు రామబ్రహ్మం. పరమశివం కారు వెనుక భాగం దగ్గరికి వచ్చాడు.

అతని దృష్టి డిక్కీమీద పడింది. డిక్కీ సందులోనుండి ఎర్రగా,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Under+World+God+Father**

* * *